# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 123 | విశాఖపట్నం | 3-2-2026 మంగళవారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 123 | VISAKHAPATNAM | 3-2-2026 TUESDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



## రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్ — PATHAKAM NEWS TELEGU DAILY — తెలుగు దినపత్రిక

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంచార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902





## సాగరతీరంలో
# జనార్ధన్ గ్యాంగ్
# కన్నింగ్ చిత్రాలు

- తల్లితండ్రుల రక్తాన్ని తాగుతున్న జనార్దన్ రావు
- నకిలీ ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో భారీ దోపిడీ..
- ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న ఇంటర్ బోర్డు ఆర్ఐవో
- పతాకం న్యూస్ స్టింగ్ ఆపరేషన్‌లో వెలుగులోకి భయంకరమై పచ్చి నిజాలు
- విశాఖ కొమ్మాదిలో విశ్వ ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో భారీ అక్రమాలు


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామ-వార్డు సచివాలయ శాఖ
APESD AC 86910017

GOVERNMENT OF ANDHRA PRADESH
REGISTRATION AND STAMPS DEPARTMENT
THE REGISTRAR OF SOCIETIES
SRIKAKULAM


Certificate of Registration
( No: 16 of 2025 )

Application No
SCR032500090858
Date: 21/01/2025

I hereby certify that SRI VISWA EDUCATIONAL SOCIETY 10-97-00/2ND LINE, PRASANTHI NAGAR, 12-KAKI STREET, KILLIPA/SRIKAKULAM URBAN/SRIKAKULAM/Srikakulam/Andhra Pradesh/India/532001 on this day registered under the Andhra Pradesh Societies Registration Act., 2001

SRIKAKULAM
Date: 21/01/2025

Certified By
Name: ALLA NAGALAKSHMI
Designation: DISTRICT REGISTRAR
Registration District: SRIKAKULAM


KP/18/
రశీదు
నెం. 1146/25 తేది: 22-12-25
పోలీసు స్టేషన్ PM Palem PS
శ్రీ P. Venkata Reddy
తండ్రి/భర్త Veerabhadra Rao
అడ్రసు D.No 2-67, Gonchala (Vill)
వారు సమర్పించిన పిటీషను/కంప్లైంట్ ముట్టినది.
స్టేషను హౌసు ఆఫీసరు / రిసప్షనిస్ట్

(పతాకం మేజర్ న్యూస్)

జనార్ధనరావు అతని కంత్రీ గ్యాంగ్‌పై బాధితులు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఇంటర్‌మీడియట్ బోర్డు ఆరఐఓ పట్టికోకపోవడం అనేక విమర్శలకు తావుతీస్తుంది .. ఈ విషయంపై సంబంధిత అధికారులను వివరణ అడిగినప్పటికీ స్పందించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే .. విశాఖ కొమ్మాదిలో నకిలీ విశ్వ ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో భారీ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. బినామీల పేరుతో ఈ సొసైటీ జనార్థన్‌రావు ముగుసులో భారీ అక్రమాలకు తెరతీశారు. కాసుల కోసం నాగమల్ల జనార్థనరావు కొల్లాల రాజ్యలక్ష్మి అండ్ కో గ్యాంగ్ విద్యాశాఖ అనుమతులు లేకుండా కోట్లాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారు నగరంలోని ఓక ప్రముఖ కాలేజీ పేరు కాపీ కోట్టి ఏలాంటి అనుమతులు లేకుండా దోపిడీ చేస్తున్నారు ఇంటర్మీడియట్ కాలేజీ లేకుండానే 2026-27 అడ్మిషన్లంటూ అక్రమ వసూళ్లు చేస్తున్నారు. ఎంపీసీ, బైపీసీ, నీట్, జేఈఈ, కోచింగ్ పేరుతో భారీగా దోపిడీ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. విద్య పేరుతో తల్లిదండ్రుల రక్తం తాగుతున్న ఈ గ్యాంగ్‌పై అనేక ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారగణం చూసి చూడనట్లు వ్యవహారించడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ముఠా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలేకాకుండా ఇతర జిల్లాల వారుకూడా మోసపోయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే కోంతమంది పేరెంట్స్ జిల్లా కలెక్టర్ కి కూడా పిర్యాదు చేసారు ఈ విషయంపై పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. అలాగే ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ ఐఓకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోవడంతో బాధితులు గగ్గోలు పెడుతున్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికా రులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి..

## రాష్ట్రంలో హింసను ప్రేరేపించేందుకు
# వైసీపీ కుట్ర: చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్:** అంబటి రాంబాబు, జోగి రమేష్ బూతు మాటలపై టీడీపీ శ్రేణుల నిరసనలు ఉద్రిక్తతకు దారితీసిన నేపథ్యంలో తెలుగుదేశం సీనియర్ నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైఎస్సార్సీపీ కుట్రలు పన్నుతోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయామనే అసహనంతో ఆ పార్టీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, వారు చేసిన పాపాల నుంచి పక్కదారి పట్టించాలని చూస్తున్నారని సీఎం దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ ట్రాప్?లో మనవాళ్లు పడకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కార్యకర్తలు సంయమనం పాటించేలా సీనియర్ మంత్రులు, నేతలు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఎక్కువగా పెట్టుబడులను సాధించి అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని సీఎం చంద్రబాబు మంత్రులకు తేల్చి చెప్పారు. దీనిని చెడగొట్టేందుకు వైఎస్సార్సీపీ శతవిధాలా యత్నిస్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తప్పు చేసిన ప్రతీ ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైఎస్సార్సీపీ ట్రాప్‌లో పడొద్దని హితవు పలికారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల మేలు కోసమే అనేది క్యాడర్ కు స్పష్టం చేయాలని నేతలను (తరువాయి 2వ పేజీలో)



## ‘మాకు ప్రాణహాని ఉంది.. భద్రత కల్పించండి’
### హైకోర్టును ఆశ్రయించిన జోగి రమేష్

2లో



## బంగ్లాదేశ్ చెర నుండి విడుదల.. విశాఖకు మత్స్యకారులు

3లో

# ఇదేనా మీ రూల్ ఆఫ్ లా?
## కూటమి ప్రభుత్వంపై రోజా ఫైర్




**నగరి, పతాకం న్యూస్:** తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, వారి ఆస్తులు, పార్టీ కార్యాలయాలే లక్ష్యంగా దాడుల పరంపర కొనసాగుతోందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఈ పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్న ‘రూల్ ఆఫ్ లా’ (చట్టబద్ధమైన పాలన) ఇదేనా? అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలపై జరిగిన దాడుల జాబితాను ఆమె వివరించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్, కొడాలి నాని, పేర్ని నాని, దాడిశెట్టి రాజా ఇళ్లతో పాటు, వల్లభనేని వంశీ, ముద్రగడ పద్మనాభం, భూమన కరుణాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వంటి సీనియర్ నేతల నివాసాలపై దాడులు జరిగాయని ఆమె పేర్కొన్నారు. (తరువాయి 2వ పేజీలో)

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### కార్మికులు

సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రమ. చికాగో కార్మికుల చారిత్రాత్మక పోరాటం నుంచి నేటి రైతాంగ, కార్మిక ఉద్యమాల వరకు తమ హక్కుల కోసం పోరాటమే కాదు, సమాజ రథానికి ఇరుసుగా పనిచేసేది, నడిపించేది శ్రామికులే. ఒకవైపు కార్పొరేట్ల దోపిడీని ఎదుర్కొంటూనే, మరోవైపు దేశ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తారు కార్మికులు. అయినప్పటికీ తమ శ్రమశక్తి విలువలో అత్యంత స్వల్పంగా మాత్రమే వీరికి లభిస్తుంది. 'విరామమెరుగక పరిశ్రమించే/ బలం ధరిత్రికి బలికావించే/ కర్షక వీరుల కాయం నిండా/ కాలువ కట్టే ఘర్మజలానికి/ ...ఖరీదు లేదోయ్' అంటాడు మహాకవి శ్రీశ్రీ. ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంలో వెల్లువెత్తిన చైతన్యం, ప్రధానంగా ఐరోపా దేశాల్లో వెల్లువెత్తిన సమ్మె పోరాటాలు, భారతదేశంలో చైతన్యవంతమైన పాత్రను నిర్వహించాయి. ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు సక్రమ వేతనాలు, సామాజిక భద్రత, 8గంటల పని కోసం కార్మిక సంఘాలు చారిత్రక పోరాటాలు జరిపాయి. దేశంలో కార్మిక హక్కులపై దాడి కొత్తది కాదు. కానీ, ఈ దాడి దేశ అత్యున్నత న్యాయస్థానం నుంచి రావడం ఆందోళనకరం. అసంఘటిత రంగంలోని ఇంటిపని కార్మికుల కనీస వేతనాలు, పని పరిస్థితులు, సామాజిక భద్రత కల్పించాలని, కనీస వేతనాల నిబంధనను అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను తిరస్కరిస్తూ... సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు- కార్మికవర్గాన్ని నేరస్తులుగా నిలబెట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి. 'దేశంలో పారిశ్రామికాభివృద్ధి నిలిచిపోవడానికి కార్మిక సంఘాలే చాలావరకు కారణమని' పారిశ్రామికవేత్తలు, యజమా నులు, నయా ఉదారవాదులు, బడా వ్యాపారవేత్తల నోట వినిపించే మాటలు... ప్రధాన న్యాయమూర్తి నోట వినిపించడమంటే, ఎన్నో సందేహాలు కలుగుతాయి. కార్మిక సంఘాల ఆధిపత్యం కారణంగా దేశంలోని అన్ని సాంప్రదాయ పరిశ్రమలు మూతప డ్డాయని సుప్రీంకోర్టు అధిపతి ఎలా చెప్పగలరు? దేశ పారిశ్రామికాభివృద్ధిని ఆపడానికి కార్మిక సంఘాల నాయకులే ప్రధానంగా బాధ్యత వహిస్తారని, కార్మికులు పని చేయడానికి ఇష్టపడరని ఏ విశ్వసనీయ ప్రభుత్వ డేటా ఆధారంగా సిజెఐ ఈ తరహా వ్యాఖ్యలు చేశారో అర్థం కాదు. ఇంటిపని కార్మికులు దోపిడీకి గురవు తున్నారని ఒకవైపు అంగీకరిస్తూనే, ఈ దోపిడీ పరిష్కారానికి చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ రూపొందిం చడానికి, కేసును చేపట్టడానికి మాత్రం సిజెఐ నిరాకరించారు. గత 17ఏళ్ల కాలంలో పారిశ్రామిక వివాదాలు గణనీయంగా తగ్గాయని కేంద్రప్రభుత్వ లేబర్ బ్యూరో నివేదిక చెబుతోంది. కార్మికులు ఎప్పుడూ అకారణంగా నిరసనలు చేయరు. చట్ట ప్రకారం యజమాని తమకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోతేనో, తమ ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తేనో వారు ఆందోళన చేస్తారు. అంతేతప్ప పరిశ్ర మలు మూతవేయడం కోసం ఎప్పుడూ ఆందోళనలు చేయరు. 'శ్రామిక జన సంస్కృతిపై మనువు విసిరిన బల్లెం... కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్- మతతత్వ రాజకీయాలు' అని ప్రముఖ కవి సుద్దాల అశోక్‌తేజ ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. రాజ్యాంగ వ్యవస్థల్లోకి ఆ భావజాలం ఎంతలా చొచ్చుకుపోయిందో ఇటువంటి సందర్భాల్లో తెలుస్తుం టుంది. కార్మికుల ప్రయోజనాలకు కాపాడాల్సిన బాధ్యతాయుతమైన స్థానంలో వున్న వ్యక్తులు, కార్పొరేట్ శక్తుల భాషలో మాట్లాడటం ప్రజాస్వామ్యానికి హానికరం. ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు, కోర్టులు జోక్యం చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేసిన సందర్భాలు గతంలో చాలానే వున్నాయి. అయితే, 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి, యువతను తీవ్రమైన ఉపాధి సంక్షోభంలోకి నెడుతున్నా స్పందించని న్యాయస్థానం.. ఇంటిపని కార్మికుల కనీస వేతనాలపై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం, కార్మిక సంఘాలను అభివృద్ధి నిరోధకులుగా చిత్రీకరించడం అంటే, కార్పొరేట్ల వైఫల్యానికి కార్మికులను బూచిగా చూపడమే అవుతుంది.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి

# తీవ్ర అన్యాయం: భట్టి విక్రమార్క



**హైదరాబాద్, పతాకం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మరోసారి తీవ్ర అన్యాయం జరిగిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన రూ.53.47 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో రాష్ట్రానికి ఆశించిన కేటాయింపులు ఏవీ దక్కలేదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు పలుమార్లు ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రిని కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని భట్టి మీడియాకు తెలిపారు. మూసీ నది ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ నగర అభివృద్ధి, మెట్రో రైల్ విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులకు నిధులు వస్తాయని ఆశించామని, కానీ కేంద్రం మొండిచెయ్యి చూపిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ ఫార్మా హబ్‌గా గుర్తింపు పొందిందని, కరోనా సమయంలో భారత్ బయోటెక్ ప్రపంచానికే వ్యాక్సిన్లు అందించిందని గుర్తుచేశారు. అయినా ఫార్మా హబ్ కార్యక్రమాల్లో తెలంగాణకు చోటు దక్కకపోవడం దారుణమన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగానికి బడ్జెట్‌లో రూ.40,000 కోట్లు కేటాయించినా, ఇప్పటికే అభివృద్ధి చెందిన హైదరాబాద్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆడియో-వీడియో, గేమింగ్, కామిక్స్‌కు కేంద్రమైన హైదరాబాద్‌ను కాదని, 'ఆరెంజ్ ఎకానమీ' కార్యకలాపాలను ముంబైకి తరలించడం అన్యాయమని అన్నారు. అంతేకాకుండా, టూరిజం, మెడికల్ హబ్, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి రంగాల్లోనూ తెలంగాణను విస్మరించారని ఆరోపించారు. సెమీకండక్టర్ యూనిట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధానిని కోరినా, ఆ ప్రాజెక్టులను ఇతర రాష్ట్రాలకు కేటాయించి తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిందని భట్టి విమర్శించారు. తమకు 4 శాతం ఆర్థిక లోటుకు అనుమతివ్వాలని కోరితే నిరాకరించిన కేంద్రం, తనకు తానుగా 4.3 శాతం ఆర్థిక లోటు నిర్దేశించుకుందని దుయ్యబట్టారు. "తెలంగాణ ఈ దేశంలో అంతర్భాగం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఎంపీలందరూ పార్టీలకు అతీతంగా ఏకమై, నిధుల కేటాయింపు కోసం ప్రధాని, ఆర్థిక మంత్రిపై ఒత్తిడి తేవాలని భట్టి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా ఆగ్రహంతోనే అంబటిపై దాడి: కొల్లు



**కృష్ణా జిల్లా, పతాకం న్యూస్ :** ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టుపట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డుపక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి అంటూ ఫైర్ అయ్యారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు. కులానికి అంటగట్టి రాజకీయ లబ్ధి పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ చీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతిని నిలపాలన్నదే లక్ష్యంగా జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన మాపై దాడులు, అరెస్టులు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యారు.. ఏం మేం బీసీలం కాదా' అని ప్రశ్నించారు.

## పవన్ ఇచ్చిన బలంతో తన ఇంటిపై దాడి జరిగిందన్న అంబటి కుమార్తె

**గుంటూరు, పతాకం న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో అంబటి రాంబాబుకు కోర్టు రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఆయన ఉన్నారు. జైల్లో ఉన్న అంబటిని ఆయన కూతురు మౌనిక పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ ఇచ్చిన బలాన్ని అడ్వాంటేజ్ గా తీసుకుని తమ ఇంటిపై కాపులు దాడి చేశారని మౌనిక అన్నారు. కాపు కులంలో పుట్టినందుకు తాను ఎంతో గర్విస్తున్నానని చెప్పారు. కాపు కులస్తులంతా పవన్ వైపు ఉన్నారని... కాపు మహిళలమైన తమను తిడుతూ తమ ఇంటిపై దాడి చేశారని మండిపడ్డారు. చంద్రబాబు గురించి తన తండ్రి అసభ్య పదజాలంతో మాట్లాడలేదని చెప్పారు. జగన్ ను చంద్రబాబు ఎన్నోసార్లు తిట్టారని మౌనిక అన్నారు. తిరుమల లడ్డూ గురించి వాస్తవాలు మాట్లాడినందుకే తమ ఇంటిపై దాడి చేశారని చెప్పారు. ఆ టాపిక్ నుంచి డైవర్ట్ చేసేందుకే దాడికి దిగారని మండిపడ్డారు. తప్పుల్ని ప్రశ్నిస్తే చంద్రబాబు తల్లిని అన్నట్టుగా చెబుతూ ఇంటిపై దాడి చేశారని అన్నారు. తమ ఇంటిపై దాడి జరుగుతుంటే హోంమంత్రి అనిత ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

## 'మాకు ప్రాణహాని ఉంది.. భద్రత కల్పించండి'

### హైకోర్టును ఆశ్రయించిన జోగి రమేష్



**ఇబ్రహీంపట్నం, పతాకం న్యూస్:** వైసిపి సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ తన భద్రత విషయమై ఎపి హైకోర్టును ఆశ్రయించారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని తన నివాసంపై టిడిపి కార్యకర్తలు దాడి చేశారని ఆరోపిస్తూ ... తనకు భద్రత కల్పించాలని కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఆయన కుమారుడు జోగి రోహిత్ కుమార్ కూడా హైకోర్టులో మరో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. తమ ఇంటిపై దాడి జరిగే అవకాశం ఉందని పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చినా వారు స్పందించలేదని రోహిత్ తన పిటిషన్‌లో ఆరోపించారు. గుంపులుగా వచ్చిన వ్యక్తులు దాడి చేస్తుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకుండా కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని పేర్కొన్నారు. తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, వెంటనే భద్రత కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆధారాలుగా కోర్టుకు సమర్పిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు. ఈ రెండు పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం కాసేపట్లో విచారణ జరపనుంది.

## సీఎంను తిట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం: శ్రీనివాస్ వర్మ

**న్యూఢిల్లీ పతాకం న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ తీవ్రంగా ఖండించారు. సోమవారం మాట్లాడుతూ.. అంబటి రాంబాబు వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని తిట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని, రాజకీయాల్లో నైతిక విలువలకు పూర్తి వ్యతిరేకమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు కేంద్ర హోంమంత్రిని కలవవచ్చన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేత చేసిన అసభ్య వ్యాఖ్యల కారణంగా రాష్ట్ర కూటమి నేతలు వ్యతిరేకత వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని రాష్ట్రపతి, హోంమంత్రిని కలవాలనుకోవడం వైసీపీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని శ్రీనివాస్ వర్మ అన్నారు. గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైన వైసీపీకి.. ప్రతిపక్ష హోదా లేదని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం మంచిది కాదన్నారు. గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని ఆయన సూచించారు. ఏపీలో వైసీపీ ఆవిర్భావం కావడం రాష్ట్ర ప్రజల కర్మ అని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. వ్యక్తిగత దూషణలు, కుటుంబ సభ్యులను దూషించడం మంచిది కాదన్నారు శ్రీనివాస్ వర్మ. కొడాలి నాని, అప్పలరాజు, అంబటి రాంబాబు లాంటివారు దూషణలు చేస్తున్నా.. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న జగన్ ఇలా మాట్లాడొద్దని చెప్పిన సందర్భాలు లేవని పేర్కొన్నారు. భార్యాబిడ్డలను తిడుతుంటే జగన్ మోహన్ రెడ్డి ఆనందపడిన తీరును అందరూ చూశారని మంత్రి శ్రీనివాస్ వర్మ చెప్పుకొచ్చారు.

(మొదటిపేజీ తరువాయి)

## వైసీపీ కుట్ర: చంద్రబాబు

ఆదేశించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులతో పుట్టిన వైఎస్సార్సీపీ ట్రాప్?లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని సీఎం చంద్రబాబు వివరించారు. పార్టీ సీనియర్ నేతలు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మన పార్టీ సిద్ధాంతాలు ప్రజల మేలు కోసమే అనేది క్యాడర్‌కు స్పష్టం చేయాలని ఆదేశించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా దొరికిపోయిందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారని తెలియజేశారు. చేసిన పాపాలను దారి మళ్లించాలనేది వైఎస్సార్సీపీ కుట్ర అని, పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా అని గుర్తు చేశారు. కానీ అది వైఎస్సార్సీపీ నేతలకు నచ్చడం లేదని, అందుకే అడ్డుకునేందుకు నానావిధాలా కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకే వైఎస్సార్సీపీ నేతలంతా బూతు పురాణం ఎత్తుకున్నారని కార్యకర్తల టెలీకాన్ఫరెన్స్‌లో నేతలు పల్లా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడులు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైఎస్సార్సీపీ అడ్డంగా బుక్ అయిందని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్సీపీని చీదరించుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారాన్ని డైవర్ట్ చేయడానికే వైఎస్సార్సీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారన్న నేతలు, వైఎస్సార్సీపీ ట్రాప్‌లో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు పడకూడదని సూచించారు. గత 20 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని వివరించారు. అన్ని వర్గాల వారు కూటమి పాలనపై సంతోషంగా ఉన్నారని మంత్రులు తెలిపారు. పెట్టుబడుదారులు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వస్తున్నారని వెల్లడించారు. వైఎస్సార్సీపీ నేతలు ఇక చేసేదేమీ లేక బూతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కార్యకర్తలను కావాలనే రెచ్చగొట్టి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అలజడులు చూసి ఏపీకి ఎవరూ రాకుండా చేయాలన్నది వైఎస్సార్సీపీ నేతల కుట్రని నేతలు దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ కవ్వింపు చర్యల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పల్లా శ్రీనివాసరావు, అచ్చెన్నాయుడులు సూచించారు.

## ఇదేనా మీ రూల్ ఆఫ్ లా?


హిందూపురం వైసీపీ కార్యాలయం, మార్గాని భరత్ కార్యాలయాలపై కూడా దాడి చేశారని తెలిపారు. అంతేకాకుండా, దేవినేని అవినాశ్, విడదల రజినిపై దాడికి యత్నించారని, ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్‌పై దాడి జరిగిందని వివరించారు. తనపై కూడా ఓ వ్యక్తిని ప్రయోగించి బూతులతో దాడి చేయిస్తున్నారని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులు కేవలం రాజకీయ నాయకులకే పరిమితం కాలేదని, పత్రికా కార్యాలయాలపైనా జరిగాయని రోజా ఆరోపించారు. సాక్షి, డెక్కన్ క్రానికల్ మీడియా సంస్థల ఆఫీసులపై జరిగిన దాడులను ఆమె తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం దారుణమని, చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని రోజా విమర్శించారు.

# బంగ్లాదేశ్ చెర నుండి విడుదల.. విశాఖకు మత్స్యకారులు



**విశాఖపట్నం, పతాకం న్యూస్ :** సముద్రంలో వేటకు వెళ్లి బంగ్లాదేశ్ తీర ప్రాంతంలో పొరపాటున ప్రవేశించి గత ఏడాది అక్టోబర్ లో అరెస్ట్ కాబడి, దాదాపు నాలుగు మాసాల పాటు బంగ్లాదేశ్ జైలులో ఉన్న 9 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. సోమ వారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో స్థానిక ఫిషింగ్ హార్బర్ కు వీరంతా చేరుకున్నారు. ఈ మత్స్యకారులంతా విజయనగరం జిల్లాకు చెందినవారు. ఆర్డీవో ఎస్.సుధాకర్, ఫిషరీస్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ ఎస్. లక్ష్మణరావు, ఎపి మేకనైజ్డ్ బోటు అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు, చీకటి రమేష్, గరికిన రవి, తదితరులు కలిసి తీర ప్రాంతానికి చేరుకున్న మత్స్యకారులకు స్వాగతం పలికి వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్ నాయుడు



**సింహాచలం, పతాకం న్యూస్ :** ఉత్తరాంధ్ర ప్రజల ఆధ్యాత్మిక ఆధారంగా, భక్తుల కోర్కెలను తీర్చే దివ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచల శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు ఉదయం సకుటుంబ సమేతంగా దర్శనం చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ పర్యవేక్షణలో ఆలయ అధికారులు కమిషనర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి బి. సత్య శ్రీనివాస్ పి.ఆర్.ఓ నాయుడు, అర్చక స్వాములు నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ వేదమంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం అందించారు. ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం కమిషనర్ దంపతులు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి భక్తిశ్రద్ధలతో గర్భగుడికి ప్రవేశించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, స్వామివారి దివ్య మంగళ విగ్రహాన్ని దర్శించి ఆధ్యాత్మిక పరవశాన్ని అనుభవించారు. దర్శనానంతరం వేద పండితులు కమిషనర్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వామివారి శేష వస్త్రంతో కమిషనర్‌ను ఘనంగా సత్కరించి, స్వామివారి జ్ఞాపిక గా స్వామివారి ఫోటో ప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షణాధికారి పూసపాటి సునీల్, ప్రోటోకాల్ సీనియర్ సహాయకులు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ పర్యటన సందర్భంగా గోపాలపట్నం లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పోలీసు విభాగాల వారు భద్రతా ఏర్పాట్లను సమర్థంగా పర్యవేక్షించారు.

## చంద్రబాబు జోలికొస్తే సహించేది లేదు: తాతయ్యబాబు



**అనకాపల్లి, పతాకం న్యూస్ :** తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ఎవరు అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు స్పష్టం చేశారు. చంద్రబాబును, లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, రాజకీయ పరంగా ఎవరైనా విమర్శించవచ్చని, కానీ వ్యక్తిగత దూషణలు, అసభ్యపదజాలం ఉపయోగించడం సరికాదన్నారు. వైసీపీ నాయకులు రాజకీయంగా టీడీపీని ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలు, దూషణలకు పాల్పడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రం అభివృద్ధి కోసం అహరహం శ్రమిస్తుంటే.. వైసీపీ నాయకులు రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. భవిష్యత్‌లో రాంబాబే కాకుండా వైసీపీ నాయకులు ఎవరైనా టీడీపీ అధినేతపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కాయల మురళి, బాబీ, చెక్కల శ్రీను, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




**అనకాపల్లి పతాకం న్యూస్ :** ఆశాలకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పనిభారం తగ్గింపు తదితర డిమాండ్లతో ఈనెల 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. సత్యవతి డిమాండ్ చేశారు. అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో బి.రామలక్ష్మి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని, ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమ్మె కర పత్రాన్ని ఆవిష్కరించారు. జిల్లా కోశాధికారి ఈ పార్వతి, రాజ్యలక్ష్మి, తార, లక్ష్మి, పాల్గొన్నారు.

## ఏపీలో అరాచకాలపై జాతీయ స్థాయి ఉద్యమం: బొత్స



**విశాఖపట్నం, పతాకం న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై జాతీయ స్థాయి ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడారు. జాతీయ ఉద్యమం కోసం వైఎస్ జగన్‌తో మాట్లాడి కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.చంద్రబాబు ప్రభుత్వం చట్టాలను చేతుల్లోకి తీసుకుని వైసీపీ నాయకులపై మూడ్రోజులుగా దుర్మార్గానికి పాల్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి అంబటి ఇళ్లు దహనం, జోగి రమేష్ ఇంటిపై పెట్రోలు బాంబులు వేయడం దౌర్జన్య పాలనకు పరాకాష్ట అని విమర్శించారు. జరుగకూడని సంఘటన జరిగితే అందుకు బాధ్యులెవరంటూ ప్రశ్నించారు. రాష్ట్రం మరో బిహార్ మాదిరిగా తయారవుతుందని ఆరోపించారు.

## అంబటి రాంబాబుపై రాష్ట్ర కోప్పల వెలమ చైర్మన్ పివిజె కుమార్ ఫైర్



**దేవరాపల్లి, పతాకం న్యూస్ :** సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి పైన అనుచితుల వ్యాఖ్యలు చేయడమే కాకుండా, సవాలు చేసిన మాజీ మంత్రికి పోలీసులు తగిన బుద్ధి చెప్పారని కార్యకర్తలుతో కలిసి మీడియా సమావేశంలో పివిజే అన్నారు. మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలంలో కార్యకర్తలు సమావేశంలో వెలమ చైర్మన్ అంబటి రాంబాబు మరియు వైసీపీ నాయకులు పై ఘాట్ వ్యాఖ్యలు చేస్తూ సమాజం సమాజ హితంగా బతకాలి, అవినీతి అహంకారంతో వైసిపికి తగిన బుద్ధి చెప్పిన ప్రజలు తీరు మారలేదంటే వీళ్ళ అహంకారం ఎంతవరకు వెళ్తుందో అర్థం చేసుకోవచ్చు.. సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ లో దశాబ్దాల పాటు అనుభవం ఉండి ఏపీ దిశను మార్చిన చంద్రబాబుపై తప్పుడు మాటలు మాట్లాడిన మాజీ మంత్రికి కోర్టు తగిన గుణపాఠం చెప్పటం హర్షించిదగిన విషయమే ఇలాంటి వ్యక్తుల్ని రౌడీయిజం చేసే వైసిపి నాయకులను జైలులో వేయటం మంచి పరిణామం అని పి వి జెకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షులు చెట్టిమిరెడ్డి సూర్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు పోతల నాయుడు, కర్రీ నాయుడు, నానాజీ, దేవుళ్ళు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వరాహ నది గట్టును పటిష్టం చేయాలి



**ఎస్.రాయవరం, పతాకం న్యూస్ :** వర్షాలు, వరదలతో కోతకు గురై ప్రమాదకరస్థితికి చేరుకున్న వరహానది గట్లను పటిష్టం చేసే చర్యలు వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని ఓమ్మవరం గ్రామ పంచాయతీ శివారు విశ్వనాథపురం (అగ్రహారం) గ్రామంలో కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సిపిఎం బృందం పర్యటించి, కోతకు గురైన వరహానది గట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ, వరహానది వరదలతో .ఈ ప్రాంతంలో నదీతీరంలోని పంటపొలాలు, జనవాసాలు, ఇతర ఆస్తులు కోతకు గురై తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కోతకు గురైన గట్లను తక్షణమే పటిష్టం చేసి, విశ్వనాథపురం అగ్రహారం సహా పరిసర గ్రామాలను రక్షించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై రాష్ట్ర హోం మంత్రి అనిత స్వయంగా స్పందించి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, సంబంధిత శాఖలు, అధికారులతో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి, ప్రజల ఆస్తులు, ప్రాణాలు కాపాడాలని కోటేశ్వరరావు కోరారు. నిర్లక్ష్యం కొనసాగితే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోర్త సత్యనారాయణ, నాయకులు మనబాల రాజేష్, మామిడి నానాజీ, కోర్రా ప్రసాద్, జోగ సత్యనారాయణ, సారిపల్లి అంజిబాబు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ధర్నా

**విశాఖపట్నం, పతాకం న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై కైలాసపురంలో జి.బుచ్చిరాజు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జోన్ కార్యదర్శి వి.ఈశ్వరరావు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్నిర్మాణం చేయాలని, సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్‌చేశారు. రోజువారి నిర్మాణ పనులు లేక, ఉపాధి దొరకక ఇబ్బందులు కార్మికులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఏమీ కొనుక్కోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో నివసిస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 1214 మెమోను రద్దుచేయాలని, కార్మికులకు సొంత ఇంటిని నిర్మించాలని, పిల్లల చదువులకు స్కాలర్ షిప్పులు, ఉపాధి కల్పించాలని, సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లైములకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కె.ప్రభాకరరావు, బి.బాబూరావు, ఎల్.రామారావు, ఎల్.శ్రీరామమూర్తి, ఆదినారాయణ పాల్గొన్నారు.

## అంబటి తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే పంచకర్ల



**పెందుర్తి, పతాకం న్యూస్ :** పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ నాయకులను రాజకీయ ఉగ్రవాదులుగా జగన్ మోహన్ రెడ్డి తయారు చేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఈ సమాజానికి జగన్మోహన్ రెడ్డి, అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలి. తన పార్టీలో మంత్రిగా పనిచేసిన ఒక నాయకుడు ముఖ్యమంత్రిపై ఇష్టం వచ్చినట్లు అవాకులు, చవాకులు పేలితే, దాన్ని ఖండించాల్సింది పోయి సమర్థిస్తున్న జగన్మోహన్ రెడ్డి నువ్వు మనిషివేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై తెలుగుదేశం కార్యకర్తలు అంబటి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుడిగా, ఉమ్మడి రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసి, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న ఒక వ్యక్తిపై సిగ్గు,లజ్జ వదిలేసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన తన పార్టీ నాయకుడిపై చర్యలు తీసుకోకుండా, సమర్థిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఈ సమాజానికి చాలా ప్రమాదకరమన్నారు. తన నీచ రాజకీయాలను తమ పార్టీలోని నాయకులందరికీ నేర్పి, నీచ రాజకీయాలు నేర్పడంలో గురువుగా తయారయ్యారన్నడు. జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి చేసిన నష్టాన్ని గుర్తించిన ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన ఇప్పటికీ బుద్ధి రాలేదని, భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కనుమరుగైపోతుందన్నారు. ఒక పార్టీని నడిపించే నాయకుడు ఎంతో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, నిన్న అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు కూటమి నాయకులందరూ తిరగబడితే తట్టుకోగలరా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబు ఈ సమాజానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఖబర్దార్ జగన్మోహన్ రెడ్డి అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి



**భీమిలి, పతాకం న్యూస్ :** స్థానిక మిషన్ గ్రీన్ ట్రస్టు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. స్థానిక చిన్న బజారు ఎల్లమ్మ గుడి ఎదురుగా ఉన్న కొండపైన డ్రోన్ల సాయంతో 220 కిలోల కుంకుడు, జామ, వేప, సీతాఫలం, చింత, రావి, మర్రి తదితర విత్తనాలను చల్లినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం మంచు ఎక్కువగా కురుస్తుండటంతో విత్తనాలు త్వరగా మొలకెత్తే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో అటవీ విస్తీర్ణం పెరిగితే భూగర్భ జలాలు పెరగడంతో పాటు జీవ వైవిధ్యం అభివృద్ధి చెందుతుందని నిర్వాహకులు తెలిపారు. అనేక కారణాల వల్ల వాయు కాలుష్యం పెరుగుతుందని, దీన్ని అరికట్టేందుకు మొక్కల పెంపకం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు ఆదిత్య, జి.వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి



**విజయనగరం, పతాకం న్యూస్:** విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గంట్యాడ మండలం బుడతనాపల్లి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేటీఎం సహకారంతో బీఆర్‌వీవీఎస్ స్వచ్ఛంద సంస్థ పది డెస్క్‌టాప్ కంప్యూటర్లతో ఈ డిజిటల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కంప్యూటర్ ని వినియోగించి ఇంటర్నెట్ ద్వారా ప్రపంచాన్ని అనుసంధానం చేసుకోవచ్చన్నారు. డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డీఈవో మాణిక్యం నాయుడు మాట్లాడుతూ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లాలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, పేటీఎం అసోసియేట్ ప్రెసిడెంట్ అంబుజ్ రస్తోగి, మేనేజరు సత్యనారాయణ, సీఈవో రామకృష్ణరాజు, ఎంఈవో వెంకటరావు, హెచ్ఎం సుబ్రహ్మణ్యం, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాలూరు బైపాస్ రహదారిలో
# నిత్యం ప్రమాదాలు!



**సాలూరు, పతాకం న్యూస్:** సాలూరు బైపాస్ రహదారిలో నిత్యం ఎంతోమంది ప్రమాదాల బారిన పడి మృత్యువాతపడుతున్నారు. మరికొందరు క్షతగాత్రులవుతున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా సంబంధిత అధికారులు మాత్రం స్పందించడం లేదు. కనీసం ఆ మార్గంలోని ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం లేదు. మొత్తంగా సాలూరు బైపాస్ రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్‌గా నిలుస్తోంది. తరచూ రాత్రి వేళల్లో ఈ ప్రాంతంలో ప్రమాదాలు సంభవిస్తుండడంతో ప్రయాణికులు ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటేనే బెంబే లెత్తిపోతున్నారు. సాలూరు పట్టణంలో ప్రత్యామ్నాంగా సుమారు రూ.45 కోట్లతో ఆరు కిలోమీటర్లు మేర బైపాస్ రోడ్డును నిర్మించారు. ఆంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన వందలాది వాహనాలు ఈ రోడ్డు మీదుగా నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే ఈ మార్గంలో ఉన్న డంపింగ్ యార్డ్‌లో చెత్తలను కాల్చడం వల్ల బైపాస్ రహదారిని పొగ కమ్మేస్తోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి ప్రమాదాలకు గురవుతున్నారు. మరోవైపు జీగిరాం, దుగ్ధసాగరం కూడళ్లలో విద్యుత్ దీపాలు లేవు. ఎక్కడా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయలేదు. వాటి కోసం ఏడాది కిందట ప్రతిపాదనలు పంపించారు. కానీ ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు. పురపాలక, పోలీసు శాఖల అధికారులు ప్రమాద స్థలాలను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ విషయాన్ని పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యల్లేవు. దీంతో చీకటి పడితే చాలు.. బైపాస్ రోడ్డులో ఎవరో ఒకరు ప్రమాదాలకు గురువుతున్నారు. మరోవైపు ఈ రోడ్డుకిరువైపులా ఆక్రమణలు పెరిగి పోతున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు, వాహనదారులు కోరుతున్నారు.

## ఏపీలో కావాలనే జగన్ అండ్ కో అల్లర్లు సృష్టించారు: ఎంపీ రమేశ్



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో శాంతిభద్రతలు ఉన్నాయా లేదా అనేది కేంద్ర ప్రభుత్వానికి తెలుసన్నారు. ఏపీలో కావాలనే జగన్ అండ్ కో అల్లర్లు సృష్టించారని ఫైర్ అయ్యారు. జగన్ కనుసన్నల్లోనే జోగి రమేశ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మూడు రోజుల నుంచి ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నామన్నారు. అంబటి, జోగి రమేశ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు ఎంపీ. సీఎం చంద్రబాబుది కన్‌స్ట్రక్టివ్ మోడ్.. జగన్‌ది డిస్ట్రక్టివ్ మోడ్ అని ఎంపీ రమేశ్ విమర్శించారు. కావాలనే వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని రమేశ్ ఫైర్ అయ్యారు. వైసీపీ ట్రాప్‌లో ఎవరూ పడొద్దని సూచించారు. కూటమి నేతలు ఎవరూ తప్పు చేయొద్దని కోరారు. సీఎం చంద్రబాబు ఏపీలో శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు ఏపీలో సుపరిపాలన అందిస్తున్నారని వెల్లడించారు.ఏపీలో ఉండే వైసీపీ నాయకులకు బడ్జెట్‌పై ఏ మాత్రం అవగాహన లేదని ఎంపీ రమేశ్ అన్నారు. మరోసారి వారు బడ్జెట్ పూర్తిగా చదువుకోవాలని సూచించారు. వైసీపీ నేతలకు ఎంతసేపూ దోచుకోవాలి, దాచుకోవాలనే ఆలోచనేనని ఎంపీ రమేశ్ విమర్శలు చేశారు.

# విద్యార్థులను చేర్పించి ఊరి బడిని కాపాడుకుందాం



**విజయనగరం, పతాకం న్యూస్:** సమ సమాజం కోసం ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించి ఊరి బడిని కాపాడుకుందామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక జెడ్పి సమావేశం హాలులో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు అధ్యక్షత ఉత్తరాంధ్ర యుటిఎఫ్ కార్యవర్గంతో జరిగిన వర్క్ షాప్‌లో వెంకటేశ్వర్లు మాట్లాడారు. సాల్ట్ ఒప్పందం రద్దు కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు విద్యార్థులు, తల్లి తండ్రులు, ప్రజలు సహకారంతో ఉద్యమం చేపట్టాలన్నారు. ఏ దేశంలోనైనా సమాజంలో ఉన్న వనరులకు ఉపయోగించుకొని ఆ ప్రజలకు సుఖవంతమైన జీవితం అందించడమే విద్య యొక్క లక్ష్యమన్నారు. కానీ నేటికీ గ్రామాల్లో అంటరానితనం, అంతరాలు ఉన్నాయన్నారు. వాటిని తొలగించి సమానత్వ భావన ఏర్పరచడం విద్య లక్ష్యమన్నారు. ప్రశ్న, పరిశోధన లేని విద్యా విధానం నేడు పాలకులు అమలు చేస్తున్నారన్నారు. ఇటువంటి పరిస్థితిలో ఆ భావజాలానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ భావజాలన్ని, ప్రజలందరికీ సమాన అవకాశాలు ఇచ్చే విద్యా రంగం కోసం మనం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బడులు కనుమరుగవు తున్న నేపథ్యంలో దానిని కాపాడుకోవడం మన బాధ్యత అని అన్నారు. అందరికీ విద్య ప్రభుత్వ బాధ్యత అని, కుల,మత బేధాలు లేకుండా సమానత్వ సమాజం కోసం పని చేయడమే మన బాధ్యత అని అన్నారు. జూన్‌లో విద్యార్దులను బడిలో చేర్పించేలా బాధ్యతగా పని చేయాలని కోరారు. గ్రామ సమావేశాలు పెట్టి, తల్లి తండ్రుల ను ఒప్పించి బడిలో చేర్పించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీడి ప్రాసెసింగ్ యూనిట్లకు సహకారం..



**పార్వతీపురం, పతాకం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అన్నివర్గాల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. పర్యాటక ప్రాజెక్టులతో పాటు విద్య, వ్యవసాయం తదితర రంగాలకు పెద్దపీట వేశారు. క్యాన్సర్, డయాబెటిక్ మందులపై పన్నులు తగ్గించారు. ప్రధానంగా జీడి సాగుతో పాటు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించన్నారు. దీంతో జిల్లా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ బడ్జెట్‌లో ఇన్‌కమ్ ట్యాక్స్ శ్లాబ్ విధానంలో ఎటువంటి మార్పులు చేయకపోవడంతో వేతనజీవులకు నిరాశ ఎదురైంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జీడి రైతులకు ఊరట కలిగించింది. సాగుకు మరింత ప్రోత్సాహం అందించనుంది. జీడి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరించనుంది. ప్రస్తుతం ఒక యూనిట్‌కు రూ. పది లక్షల వరకు సబ్సిడీ ఇసున్నారు. భవిష్యత్తులో దీనిని మరింత పెంచే అవకాశం ఉంది. కాగా జిల్లాలో పార్వతీపురం, సీతంపేట, ఐటీడీఏల పరిధిలో సుమారు 74 వేల ఎకరాలు జీడి సాగుతుంది. అత్యధికంగా గిరిజనులు ఈ పంటపై ఆధారపడి జీవనం సాగి స్తున్నారు. అయితే ఏటా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల కారణంగా వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్‌లో కేంద్రం సహకరిస్తే.. వారి పరిస్థితి మారనుంది. ఇదిలా ఉండగా ఆర్థిక ప్రోత్సాహం లేక.. జిల్లాలో మూతపడిన జీడి ప్రాసెసింగ్ యూనిట్ల పునఃప్రారంభానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. క్యాన్సర్ బాధితులు ఉపయోగించే 17 రకాల ఔషధాలపై ఈ బడ్జెట్‌లో పన్ను తగ్గించారు. దీంతో ఆయా మందుల ధరలు తగ్గనున్నాయి. జిల్లాలో నోటిక్యాన్సర్‌తో బాధపడుతున్నవారు 136 మంది, రొమ్ము క్యాన్సర్ బాధితులు 105 మంది ఉన్నారు. ఇటీవల చేపట్టిన సర్వేలో నోరు, రొమ్ము, ముక్కు క్యాన్సర్ లక్షణాలతో 346 మంది బాధపడుతున్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. వారికి తగు వైద్య పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ నిర్ధారణ చేయాల్సి ఉంది. కాగా బడ్జెట్‌లో క్యాన్సర్ మందులపై పన్ను తగ్గించడంతో జిల్లాలో బాధితులకు కాస్త భారం తగ్గనుంది. ఇకపోతే షుగర్ మందులపై కూడా కేంద్రం పన్ను తగ్గించింది. దీంతో జిల్లాలో ఉన్న సుమారు 30 వేలకు పైబడి ఉన్న మధుమేహ బాధితులకు ఊరట కలగనుంది.

## నిడదవోలులో 3 ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపండి... కేంద్ర మంత్రికి పురందేశ్వరి విజ్ఞప్తి



**నిడదవోలు, పతాకం న్యూస్:** ప్రయాణికుల సౌకర్యార్థం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు రైల్వే స్టేషన్‌లో మూడు ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల (హాల్ట్) కల్పించాలని రాజమండ్రి ఎంపీ, బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి ఆమె ఒక వినతిపత్రం అందజేశారు. విజయవాడ--విశాఖపట్నం, విజయవాడ--నర్సాపురం ప్రధాన మార్గాలను అనుసంధానించే కీలకమైన జంక్షన్‌గా నిడదవోలు ఉందని పురందేశ్వరి తన వినతిలో పేర్కొన్నారు. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ (18519/18520), జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (12805/12806), కోకనాడ ఎక్స్‌ప్రెస్ (12775/12776) రైళ్లకు ఇక్కడ హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

ముంబై వెళ్లే చిన్న వ్యాపారులు, రోజువారీ కూలీలు, ఉద్యోగులతో పాటు ద్వారకా తిరుమల, విజయవాడ, మంగళగిరి వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్రికులు ఈ రైళ్ల కోసం ఇతర స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోందని ఆమె తెలిపారు. సాధ్యత నివేదిక (ఫీజిబిలిటీ రిపోర్ట్) ప్రకారం, ఈ రైళ్లను నిడదవోలులో ఆపడానికి కేవలం 4 నుంచి 5 నిమిషాల అదనపు సమయం మాత్రమే పడుతుందని, దీనివల్ల ఇతర రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రైల్వేకు అదనపు ఆదాయం కూడా సమకూరుతుందని పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ రైళ్లకు నిడదవోలులో హాల్ట్ మంజూరు చేయాలని ఆమె కేంద్రాన్ని కోరారు.

## జూన్ 30 నాటికి పూర్తి కానున్న కొత్తవలస రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు



**కొత్తవలస, పతాకం న్యూస్:** కొత్తవలస రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు జూన్ 30 నాటికి పూర్తి కానున్నాయని, అప్పటికి అమృత్‌భారత్ రైల్వేస్టేషన్ అందుబాటులోకి వస్తుందని వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బ్రో అన్నారు. కొత్తవలస రైల్వేస్టేషన్‌ను సందర్శించిన ఆయన ఆధునికీకరణ పనులను ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అమృత్ భారత్ రైల్వేస్టేషన్‌గా కొత్తవలస రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తున్నంత మాత్రాన అమృత్‌భారత్ రైళ్లకు కొత్తవలసలో హాల్ట్ కల్పించాలని లేదన్నారు. అమృత్‌భారత్ రైల్వే స్టేషన్ వేరు, అమృత్‌భారత్ రైళ్లు వేరని చెప్పారు. వాల్తేరు డివిజన్ పరిధిలో 15 రైల్వేస్టేషన్‌లను అమృత్ భారత్ రైల్వేస్టేషన్‌లుగా ఆధునికీకరణ చేస్తున్నామన్నారు. వీటన్నింటినీ ఈసంవత్సరం డిసెంబర్ 31వ తేదీ నాటికి పూర్తి చేస్తామన్నారు. వీటిల్లో వివిధ రకాల సౌకర్యాలను కల్పిస్తామని, దివ్యాంగులకు మరింత సౌకర్యవంతంగా ఉంటాయన్నారు. రాబోయే రోజుల్లో వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, అందుకు తగ్గట్టుగా ట్రాక్‌లను నిర్మిస్తున్నామన్నారు. ఎక్కడా కాపలాదారుడు ఉండే రైల్వే గేట్‌లు, లెవిల్‌క్రాసింగ్‌లు ఉండకుండా అండర్ బ్రిడ్జిలు, ఫుట్‌ఓవర్‌బ్రిడ్జిలు, ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని రైల్వేశాఖ చేపడుతుందన్నారు. అంతకుముందు ఆయన కొత్తవలస రైల్వేస్టేషన్‌లో పార్కు ఎదురుగా ఏర్పాటుచేసిన షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును, మహిళా ఉద్యోగులవిశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రైల్వేశాఖ అధికారులు దీన్‌మణి ప్రసాద్, మహారాన్, సాయినాథ్, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాంలో భారీ చోరీ
## కిలోకు పైగా బంగారం, వెండి మాయం



**రాజాం, పతాకం న్యూస్:** ఇటీవల తరచూ వార్తల్లో నిలుస్తున్న అంశం బంగారం. ధరల హెచ్చు తగ్గులతో సామాన్యుల నుంచి స్టాక్ మార్కెట్ వరకూ ప్రతీచోట చర్చనీయాంశమైంది. మరో వైపు వెండి రెట్టింపు ధరలతో కొండెక్కినా మళ్లీ కాస్త నెమ్మదించింది. ఏదేమైనప్పటికీ బంగారం, వెండి కొనగలమా అని జనాలు అనుకునే పరిస్థితులు వచ్చాయి. ఇదిలా ఉంటే మరోవైపు కొందరు కేటుగాళ్లు తమ చేతివాటంతో దోపిడీకి పాల్పడుతున్నారు. పక్కా ప్రణాళికలతో నిఘా పెట్టి మరీ చోరీలకు పాల్పడుతూ ప్రజల్ని భయాందోళనలకు గురి చేస్తున్నారు. ఎంతో కష్టపడి సంపాదించిన సొమ్ము ఒక్క రాత్రిలో లూటీ చేస్తున్నారు. ఇటువంటి ఘటన విజయనగరం జిల్లాలో జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని రాజాం పట్టణంలో దొంగలు రెచ్చిపోయి కోట్ల విలువ చేసే సొమ్ము కాజేశారు. రెండు ఇళ్లలో దాదాపు కిలోన్నర బంగారం దోచుకెళ్లారు. స్థానిక జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్స్ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు. ఆ ఇంటి యజమాని చిన్న పిల్లల వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నగేశ్. అతని ఇంట్లో దుండగులు 1,250 గ్రాముల బంగారం, కిలో వెండి దొంగతనం చేశారు. వైద్యుడి కుటుంబం విశాఖలో ఉంటోంది. శనివారం విధులు ముగించుకుని నగేశ్ కూడా విశాఖ వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చేసరికి మెయిన్ డోర్ తాళం తొలగించి ఉంది. బీరువాలోని వెండి, బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి ఆయన పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు క్లూస్ టీమ్‌తో ఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మరోవైపు దీనికి సమీపంలోని మరో నివాస సముదాయంలోనూ చోరీ ఘటన చోటు చేసుకుంది. జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న కృష్ణారెడ్డి ఇంట్లో 20 తులాల బంగారు నగలను దుండగులు దోచుకెళ్లారు. ఈ రెండు ఘటనలు జిల్లాలో కలకలం రేపాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పగలూ, రాత్రి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు.

## ఇక వందేభారత్ స్లీపర్ రైలు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ఇక వందేభారత్‌లో స్లీపర్ రైలు పట్టాలెక్కనుంది. వందేభారత్ స్లీపర్ రైలును ముందుగా కొల్‌కతా -- గౌహతి మార్గంలో త్వరలో ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులు మీదుగా ఈ రైలు ప్రారంభిస్తామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లోని హౌరా, అస్సాంలోని గౌహతి మధ్య నడిచే ఈ వందేభారత్ రైలు టిక్కెట్ ధరలు విమానయాన ఛార్జీల కంటే తక్కువగానే ఉంటాయని తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఈ సర్వీసును ప్రారంభించే అవకాశముందని, రెండు మూడు రోజుల్లో తేదీ నిర్ణయమవుతుందని చెప్పారు.న ప్రస్తుతం గౌహతి-హౌరా విమాన ఛార్జీలు రూ.6 వేల నుంచి రూ.8 వేలు ఉన్నాయని, 'వందేభారత్ రైలులో ఆహారంతో సహా థర్డ్ ఏసి ఛార్జీ సుమారు రూ. 2,300, సెకెండ్ ఏసి ఛార్జీ రూ. 3 వేలు, ఫస్ట్ ఏసి రూ. 3,600గా ఉంటాయని చెప్పారు.

## స్వయం సహాయక సంఘాల మహిళా పారిశ్రామిక వేత్తలతో 'షీమార్ట్స్'



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) మహిళా పారిశ్రామికవేత్తలతో 'షీమార్ట్స్'ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బడ్జెట్ ప్రసంగంలో ఆమె మాట్లాడుతూ.. కమ్యూనిటీ యాజమాన్యంలో రిటైల్ దుకాణాలను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. లక్‌పతి దీదీ పథకంలో భాగంగా మహిళలు క్రెడిట్ లింక్డ్ జీవనోపాధి నుండి వ్యాపార సంస్థల యజమానులుగా మారడానికి ఇది మరో అడుగుగా పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకారం.. ఇప్పటివరకు రెండు కోట్లమందికి పైగా మహిళలు లఖ్‌పతి దీదీలుగా మారారు. 2027 నాటికి మూడు కోట్ల మంది మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల వార్షిక ఆదాయం రూ.లక్ష చేరుకోవడమే లక్ష్యం అని పేర్కొంది.

## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి మొండి చేయి

### సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు




**విజయవాడ, పతాకం న్యూస్:** పార్లమెంటులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిందని, కేంద్రం నిధులు కేటాయించేటట్లు చేయడంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి ఇవ్వలేదు. అప్పులు ఇప్పించి దాన్నే సహాయంగా ప్రకటించుకోవడం దారుణమన్నారు. ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టుకు గతంకన్నా నిధులు తగ్గించి 3వేల కోట్లుకు కుదించారు. ఈ నిధులతో 2026లోనే ఎలా పూర్తి చేస్తారో రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నిర్వాసితుల పునరావాసానికి 21వేల కోట్లు అవసరం కాగా ఇందులో ఎంత కేటాయించారో కూడా చెప్పలేదు. మొదటిదశలో కూడా 20శాతమే పునరావాసం పూర్తయినట్లు చెప్తున్నారు. అదికూడా వాస్తవం కాదు. నిర్వాసితులను గాలికి వదిలి పోలవరం ఎలా పూర్తవుతుందని ప్రశ్నించారు. అమరావతికి గ్రాంటు ఇవ్వడానికి బదులుగా అప్పులు ఇప్పించడం రాష్ట్రానికి భారం అవుతుంది. ఉపాధిహామీ పథకానికి నిధులు కోతపెట్టారు. కొత్త పథకం ప్రకారం 125 పనిదినాలు కల్పించాలంటే 3 లక్షల కోట్లు కావాలి. అందులో కేంద్రం వాటా 60% ప్రకారం లక్ష 80 వేలు కోట్లు ఇవ్వాలి. కానీ కేటాయించింది. 90 వేల కోట్లు మాత్రమే. అంటే అవసరమైనదానిలో సగం మాత్రమే కేంద్ర ప్రభుత్వ తప్పుడు ప్రచారానికి ఇది నిదర్శనం. రాయలసీమ, కడప ఉక్కు, ఉత్తరాంధ్ర, ప్రకాశం (మార్కాపురం) వెనుకబడిన ప్రాంతాలకు పూర్తి అన్యాయం జరిగింది. మన రాష్ట్రానికి కేంద్రం సహాయం చేస్తున్నదని కూటమి నేతలు రోజూ గొప్పలు చెప్పుకోవటం సిగ్గుచేటు. వారం వారం ఢిల్లీ ప్రదక్షిణలు చేస్తున్నా కేంద్రం నిధులు విదల్చలేదు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రాలకు విడుదల చేయాల్సిన నిధుల్లో 2లక్షల కోట్లు కోతపెట్టారు. కేంద్రంలో బిజెపిని బలపరుస్తున్న తెలుగుదేశం, వైసిపి పార్టీలు దీనిపై స్పందించాలి. రాష్ట్రానికి, దేశ ప్రజలకు అన్యాయం చేసి కేంద్ర నిధులను కార్పొరేట్లకు పందేరం చేస్తున్న కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలని, రాష్ట్రానికి నిధులు సాధించడానికి ఉద్యమించాలని ప్రజలకు సిపిఐ(యం) రాష్ట్రకార్యదర్శి విజ్ఞప్తి చేశారు.

# కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రతిఘటించండి

## ప్రజానీకానికి సీఐటీయూ పిలుపు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రతిఘటించాలని సిఐటియు పిలుపునిచ్చింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ కీలకమైన మలుపునకు చేరుకుందని, అంతర్జాతీయ వాతావరణం కూడా తీవ్రమైన భౌగోళిక, రాజకీయ మార్పులకు లోనవుతోందని, దీనివల్ల రాబోయే సంవత్సరాల్లో పెట్టుబడులు, సరఫరా గొలుసులు, అభివృద్ధి అవకాశాలు బాగా దెబ్బతింటున్నాయని ఆర్థిక సర్వే స్వయంగా అంగీకరించినప్పటికీ ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి పార్లమెంట్‌కు సమర్పించిన బడ్జెట్ అసమంజసంగా, దిశా నిర్దేశం లేనిదిగా కనిపిస్తోందని సిఐటియు విమర్శించింది. కల్లోలంగా వున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో ప్రధానంగా ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించేలా లేదా ఆ పరిస్థితులకు భారత్‌ను సన్నద్ధం చేసేందుకు అర్థవంతమైన విధాన మార్పును అందించేలా ఈ బడ్జెట్ లేదని విమర్శించింది. ఈ మేరకు సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎలమరం కరీం ఒక ప్రకటన విడుదల చేశారు. 'కార్మిక వర్గంపైకి, సామాన్య మానవుడిపైకి భారాన్ని బదలాయించడం ద్వారా అంతర్జాతీయ పెట్టుబడిదారీ వ్యవస్థలో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అర్థిక సర్వే, కేంద్ర బడ్జెట్‌లు ప్రయత్నిస్తున్నాయని సిఐటియు, ఇతర కేంద్ర కార్మిక సంఘాలు హెచ్చరిస్తూనే వచ్చాయి. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను తీసుకురావడం, నాణ్యతా నియంత్రణా ప్రమాణాలను నీరు గార్చడం, దేశీయ పరిశ్రమలను బలహీనపరచడం వంటి చర్యలను సంస్కరణల ఎజెండాగా ప్రభుత్వం చెప్పుకుంటోంది. 'యువజన శక్తి' అంటూ వాక్చాతుర్యంతో మొదలైన బడ్జెట్ ప్రసంగం చివరగా 'విద్య నుండి ఉపాధి, సంస్థల వరకు' ఉన్నత స్థాయి సంఘం ఏర్పాటు ప్రతిపాదనతో ముగిసింది. ఈ కమిటీ లక్ష్యాలను 2047వరకు విస్తరించారు. భారతదేశపు యువతకు మంచి, భద్రతతో కూడిన ఉపాధి అవసరం, అంతేకానీ సుదూర హామీలు కాదు. ఈ బడ్జెట్‌ను గణాంకాల పరంగా చూసినట్లైతే ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో వున్నట్లు కనిపిస్తోంది. ఆకలి, నిరుద్యోగం వంటి వాస్తవికతలపై దృష్టి పెట్టడం కన్నా ఆర్థిక లోటును 4.3 శాతానికి తీసుకురావడానికి, రుణాలు -- జిడిపి మధ్య నిష్పత్తిని 55.6శాతానికి కుదించడానికి సూక్ష్మ ఆర్థిక దృక్పథాలకు, విధానాలకే ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. ఇది పేదల చేతుల్లో నుండి ద్రవ్య లభ్యతను ఉపసంహరించే బడ్జెట్. రూ.53.5 లక్షల కోట్ల వ్యయాన్ని చూపిస్తున్నప్పటికీ సామాజిక మద్దతును వ్యవస్థాగతంగా తుడిచిపెట్టారని వాస్తవిక పరిస్థితి వల్ల తెలుస్తోంది. అధికంగా లాభార్జన సాగించే కార్పొరేట్లపై పన్నులు వేయడం ద్వారా ఆదాయాలను పెంచుకునేందుకు ప్రయత్నం జరిగినట్లు కనిపించడం లేదు. కోటీశ్వరులపై వరాల జల్లు కురిపించారు. కనీస ప్రత్యామ్నాయ పన్ను (మ్యాట్)ను 15నుండి 14 శాతానికి తగ్గించారు. అదే సమయంలో తిరోగమన జిఎస్‌టి, వ్యక్తిగత ఆదాయపన్నుల కారణంగా రూ.28.7లక్షల కోట్ల మేర పన్నుల భారాన్ని సామాన్యుడు ఎదుర్కొంటున్నాడని సిఐటియు విమర్శించింది. మొట్టమొదటిసారిగా కార్పొరేట్ పన్ను వసూళ్ళు (12.3లక్షల కోట్లు) కన్నా వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళు ్ళ (14.66లక్షల కోట్లు) అధికంగా వున్నాయి. వ్యాపారం చేయడంలో సౌలభ్యతను కల్పించే పేరుతో ఈ బడ్జెట్ పన్ను ఎగవేతదారులు, కార్పొరేట్ల కోసం డీ క్రిమినలైజేషన్ ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్లింది. కార్పొరేట్ రంగానికి ఇచ్చే రాయితీలు, ప్రోత్సాహకాల కోసం ఈ బడ్జెట్ మరిన్ని కేటాయింపులను పెంచనుంది, విస్తరించనుంది. దేశీయ టారిఫ్ జోన్‌లో సబ్సిడీ ధరలకు సెజ్ యూనిట్లను విక్రయించేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఇది దేశీయ సంస్థలను బలహీనపరిచింది. ఇది, ఒకపక్క కార్మికులను అభద్రతా భావానికి గురిచేస్తూ మరోపక్క పెట్టుబడులను ముప్పు నుండి రక్షించుకునే ప్రయత్నాన్ని వెల్లడిస్తోంది. సంఘటిత రంగంలో ఉపాధి స్తబ్దత లక్షలాదిమంది కార్మికులను ఏ మాత్రమూ భద్రత లేని గిగ్ పనుల వైపునకు నెట్టివేసింది. ఆర్థిక సర్వే పదేపదే ప్రస్తావించినప్పటికీ బడ్జెట్‌లో మాత్రం గిగ్ వర్కర్ల సంక్షేమానికి ఎలాంటి చర్యల చేపట్టలేదు. పైగా వారికి చట్టపరమైన గుర్తింపునందిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైంది. అలాగే అసంఘటిత రంగాల్లోని ఇతర కేటగిరీలకు చెందిన కార్మికులకు కూడా బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు లేవని' సిఐటియు పేర్కొంది. దేశంలో కార్మిక వర్గం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో బతకడానికి ఇబ్బందులు పడుతున్న సమయంలో పూర్తిగా ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని సిఐటియు విమర్శించింది. ఈ కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను పూర్తిగా ప్రతిఘటించాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె సందర్భంగా ఈ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ సమైక్యంగా వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చింది.

# అరకులోయలో ట్రెక్కింగ్ ట్రైల్స్ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో స్థానం



**పాడేరు, పతాకం న్యూస్:** ఆంధ్రా ఊటీగా పేరుగాంచి పర్యాటకంగా దినదినాభివృద్ధి చెందుతున్న అరకులోయ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కొండలు కోనలున్న అరకులోయ ప్రాంతంలో ట్రెక్కింగ్ ట్రైల్స్ అభివృద్ధికి కృషి చేస్తామని పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ స్వయంగా ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో అరకులోయలో ట్రెక్కింగ్ ట్రైల్స్ అభివృద్ధిపై ప్రస్తావించడం విశేషం. మన్యంలో ఇన్నాళ్లుగా ప్రకృతి అందాలపైనే ఆధారపడి పర్యాటకం కొనసాగుతున్నది. ఇకపై ఇక్కడున్న కొండలు, కోనలను సైతం సందర్శకులకు సరికొత్తగా చూపించి పర్యాటకంగా అభివృద్ధికి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ట్రెక్కింగ్ అభివృద్ధిపై దృష్టి సారించింది. ఇప్పటికే ఏజెన్సీలో అరకులోయ మండలం గాలికొండ, సుంకరమెట్ట ప్రాంతాల్లో, హుకుంపేట మండలం అరమకొండ (సీతమ్మకొండ) ప్రాంతానికి వివిధ ప్రాంతాలకు చెందిన వారు వచ్చి ట్రెక్కింగ్ అనుభూతిని పొందుతున్నారు. అయితే పర్యాటకుల వ్యక్తిగత ఆసక్తి మేరకు మాత్రమే ఇన్నాళ్లుగా ఏజెన్సీలో ట్రెక్కింగ్ ప్రక్రియ కొనసాగుతున్నది. దీంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి, ఉపాధి, ఆదాయం వంటివి లేని పరిస్థితి నెలకొంది. కాని కేంద్ర ప్రభుత్వం అరకులోయ కేంద్రంగా ట్రెక్కింగ్ ట్రైల్స్ అభివృద్ధికి చర్యలు చేపట్టేందుకు ముందుకు రావడంతో రానున్న రోజుల్లో అరకులోయ ప్రాంతం సాహస క్రీడలకు వేదికగా మారేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని పర్యాటకులు, క్రీడాకారులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ట్రెక్కింగ్ ట్రైల్స్ అభివృద్ధితో ఇప్పటికే అరకులోయ ప్రాంతాల్లో ప్రకృతి అందాలను తిలకించేందుకు వస్తున్న సందర్శకులకు కొండలు, అడవులు, లోయలు, జలపాతాలు, మారుమూల గ్రామాల మధ్యగా వెళుతూ ప్రకృతితో మరింతగా మమేకమయ్యే అనుభూతిని కలిగిస్తుంది. దీంతో ఇన్నాళ్లుగా దూరం నుంచి చూస్తున్న అడవులు, లోయలు, కొండ కోనల వద్దకు స్వయంగా నడుచుకుంటూ వెళ్లే అవకాశం కలుగుతుంది. యువత, ట్రెక్కింగ్‌పై ఆసక్తి ఉన్న దేశ, విదేశీయ పర్యాటకులను సైతం అరకులోయ ప్రాంతం ఆకర్షిస్తున్నది. గైడ్లుగా, స్థానిక ఆహారాలను అందించేందుకు, హోమ్‌స్టే, రవాణా సేవలు, హస్తకళల వస్తువుల విక్రయం ద్వారా స్థానికులకు ఉపాధి ఆదాయం లభిస్తుందని భావిస్తున్నారు. అలాగే ట్రెక్కింగ్ ట్రైల్స్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అరకులోయ ప్రాంతాన్నే ఎంపిక చేసేందుకు గల కారణాలను పరిశీలిస్తే.. ఈప్రాంతంలో కొండలు, లోయలు, జలపాతాలు, కాఫీ తోటలతో ప్రకృతి అందాలు ఎంతో ఆకర్షణీయంగా ఉండడంతో పాటు పర్యాటకంగా గుర్తింపు పొంద డమేనని తెలుస్తున్నది. కేంద్ర బడ్జెట్ ప్రస్తావనలో అరకులోయ ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యతనీయడం పట్ల ఈ ప్రాంతీయులు, పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# లివర్ వ్యాధులు ఉంటే చర్మం ఈ లక్షణాలను తెలియజేస్తుంది..!



సాధారణంగా కాలేయ వ్యాధులు చాలా నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతాయి. సమస్య మొదలయ్యే ముందు సంకేతాలు తక్కువగా ఉండడం లేదా అస్సలు ఉండకపోవడం జరుగుతుంది. దీంతో లక్షణాలను గుర్తించలేక చాలా మంది తీవ్ర అనారోగ్యానికి గురవుతూ ఉంటారు. కానీ మన చర్మం కాలేయ వ్యాధి లక్షణాలను చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ లక్షణాలు చాలా సూక్ష్మమైనవే అయినప్పటికీ తీవ్రమైన కాలేయ సమస్యలను సూచిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. చర్మం పసుపు రంగులోకి మారడం, దురద వంటి లక్షణాలు హెపటైటిస్ వంటి తీవ్రమైన సమస్యలను సూచిస్తాయి. ఈ లక్షణాలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం వల్ల మనం తీవ్ర అనారోగ్యానికి గురి కాకుండా ఉంటాం. కాలేయ సమస్యలను తెలియజేసే, విస్మరించకూడని చర్మ సంబంధిత లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### చర్మం పసుపుగా మారడం..

కాలేయ పనితీరు దెబ్బతినడం వల్ల కనిపించే సాధారణ లక్షణాల్లో కామెర్లు ఒకటి. ఎర్ర రక్తకణాల విచ్ఛిన్నం ఫలితంగా ఏర్పడే బైలిరుబిన్‌ను కాలేయం ప్రాసెస్ చేయలేదు. దీంతో పసుపు రంగులో ఉండే బైలిరుబిన్ రక్తం, కణజాలాలలో పేరుకుపోతుంది. దీనివల్ల చర్మం పసుపు రంగులోకి మారుతుంది. కామెర్లు తీవ్రమైన కాలేయ అనారోగ్యానికి సంకేతం కనుక ఈ లక్షణం కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. మన శరీరంలో ముఖం, మెడ, చేతులు, ఛాతిపై ఎరుపు రంగులో వెబ్ ఆకారంలో రక్తనాళాలు విస్తరించి కనిపిస్తాయి. కాలేయం ఈస్ట్రోజన్ హార్మోన్ ను సరిగ్గా జీవక్రియ చేయలేనప్పుడు ఇలా జరుగుతుంది. ఇది దీర్ఘకాలంగా కాలేయం పనిచేయకపోవడాన్ని సూచిస్తుంది. ఆల్కహాల్ లేదా బలహీనమైన కాలేయ పనితీరు ఉన్న వ్యక్తుల్లో చర్మంపై సాలీడు (వెబ్) లాంటి రక్తనాళాలు ఎక్కువగా కనిపిస్తాయి. గర్భిణీ స్త్రీలల్లో కూడా ఇవి కనిపిస్తాయి. అయితే అకస్మాత్తుగా ప్రారంభమైతే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

### అరచేతుల్లో ఎరుపుదనం..

అరచేతిలో అలాగే బొటనవేలు, చిటికిన వేలు బేస్ వద్ద నిరంతరం ఎరుపుగా ఉంటుంది. దీర్ఘకాలిక కాలేయ వ్యాధి కారణంగా రక్తప్రవాహంలో, హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఈ లక్షణాలు కనిపిస్తాయి. ఫ్యాటీ లివర్ తో పాటు ఆటోఇమ్యూన్ హైపటైటిస్, కాలేయ ఒత్తిడి వంటి అనారోగ్య సమస్యలతో బాధపడే వారిలో ఎక్కువగా ఈ లక్షణం కనిపిస్తుంది. ఇటువంటి కాలేయ సమస్యలు కూడా తీవ్ర అనారోగ్యానికి దారి తీస్తాయి కనుక నిర్లక్ష్యం చేయకూడదు. కాలేయం పనిచేయకపోవడం వల్ల రక్తంలో పిత్త ఆమ్లాలు పేరుకుపోతాయి. దీంతో తీవ్రమైన దురద వస్తుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో దురద ఎక్కువగా ఉంటుంది. చేతులు, కాళ్ళు, అవయవాలను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. కొలెస్టాసిస్ లేదా ప్రైమరీ బిలియరీ కోలాంగైటిస్ వంటి సమస్యలతో బాధపడే వారిలో దురద వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీర్ఘకాలం పాటు భరించలేని దురద ఉన్నట్లయితే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

### చర్మంపై నల్లని మచ్చలు..

చర్మం నల్లగా మారడంతో పాటు కళ్ళు, నోరు, చంకల చుట్టూ కూడా చర్మం నల్లగా మారుతుంది. దీర్ఘకాలిక కాలేయం వ్యాధితో బాధపడే వారిలో ఇలా జరుగుతుంది. హార్మోన్ల అసమతుల్యత, ఇన్సులిన్ నిరోధకత కారణంగా, కాలేయం పనిచేయకపోవడం వల్ల శరీరంలో మెలనిన్ పెరగడం వల్ల ఇలా జరుగుతుంది. హిమోక్రోమాటోసిస్, ఆటో ఇమ్యూన్ లివర్ డిసీజ్, నాన్ ఆల్కహాలిక్ స్టీటోహెపటైసిస్ వంటి సమస్యలతో బాధపడే వారిలో హైపర్ పిగ్మెంటేషన్ కలుగుతుందని అధ్యయనాల ద్వారా కనుగొన్నారు.

ఇక లక్షణాలు మొదట్లో చిన్నగా ఉన్నప్పటికీ కాలేయ వ్యాధిని గుర్తించడంలో కీలకంగా పనిచేస్తాయి. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయడం, మద్యపానం మానేయడం, క్రమంగా తప్పకుండా కాలేయ సంబంధిత పరీక్షలు చేయించుకవడం వల్ల కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ముందుగా గుర్తించడం వల్ల కాలేయ నష్టాన్ని తగ్గించడంతో పాటు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# ముఖంపై నల్ల మచ్చలతో ఇబ్బంది పడుతున్నారా?



ముఖంపై నల్లటి మచ్చలు కనిపిస్తే చాలా ఎంతో ఫీల్ అవుతారు. తాము అందంగా కనబడడం లేదని బాధపడతారు. వాటిని పోగొట్టు కునేందుకు చాలా ప్రయత్నాలు చేస్తారు. అలాంటివాటిలో విటమిన్ సి వాడడం ఒకటి. దీనిని వాడడం వల్ల నేచురల్‌గానే ముఖంపై నల్ల మచ్చలు తగ్గుతాయి. అయితే, మనకి విటమిన్ సి ట్యాబ్లెట్స్, సీరమ్ రెండు రూపాల్లో దొరుకు తుంది. మరి ఏం వాడితే రిజల్ట్ బాగుంటుందో తెలుసుకోండి. ఆ విధంగా ఫాలో అయితే మొటి మలు, మొటిమల మచ్చలు తగ్గడమే కాకుండా, స్కిన్ మెరు స్తుంది కూడా. మొటిమలు, మొటి మల మచ్చలు చాలా కామన్ ప్రాబ్లమ్. కానీ, వీటిని తగ్గించు కునేందుకు మనం ఎన్నోప్రయత్నాలు చేస్తాం. కారణం, మచ్చల్లేని చర్మమంటే చాలా మందికి ఇష్టం. కాబట్టి, చర్మంపై మచ్చల్ని దూరం చేసుకునేందుకు రకరకాల ఫేస్‌ప్యాక్స్, మాస్క్ అలా ట్రై చేస్తుంటాం. వీటిలో విట మిన్ సి కూడా ఒకటి. దీ నిని వాడడం వల్ల చర్మ రంగు మెరవడమే కా కుండా మచ్చలు, హైపర్ పిగ్మం టేషన్ వంటివి కూడా తగ్గుతాయి. అయితే, విటమిన్ సి ట్యాబ్లెట్స్ తీసుకున్నా, సీరమం వాడినా సమస్య తగ్గుతుందా, అసలు నల్ల మచ్చలు తగ్గేందుకు ట్యాబ్లెట్స్, సీరమ్ రెండింటిలో ఏది మంచిది? ఇలాంటి కన్‌ఫ్యూజన్‌లో ఉంటారు చాలా మంది. దీనికోసం ఎక్స్‌పర్ట్స్ ఏం చెబుతున్నారో తెలుసుకోండి. ఫేమస్ డెర్మటాలజిస్ట్ అంకుర్ సరిన్ తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో ఓ వీడియోని షేర్ చేశారు. విటమిన్ సి శరీరానికి ముఖ్య పోషకం. దీని వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. చర్మాన్ని దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా ఇమ్యూనిటీని పెంచుతుంది. దీంతో పాటు చర్మంపై మచ్చల్ని తగ్గించి, మెరుపుని అందిస్తుంది. డాక్టర్ ప్రకారం విటమిన్ సి మంచిదే. అయితే, దానిని మనం ట్యాబ్లెట్‌లా తీసుకుంటే కొద్దిగా మాత్రమే లాభం ఉంటుంది. అధ్యయనాల ప్రకారం, విటమిన్ సి ట్యాబ్లెట్స్ తీసుకుంటే అందులో 2 శాతం మాత్రమే చర్మానికి అందుతుంది. మిగతాది శరీరంలో వివిధ పనులకి ఉపయోగపడుతుంది. కాబట్టి, మచ్చలు తగ్గి మెరుపు పొందడానికి ట్యాబ్లెట్స్ వాడడం వల్ల అంతగా ఉపయోగం ఉండదు. మీరు విటమిన్ సి వాడితే దాని ఎఫెక్ట్ త్వరగా తెలుస్తుంది. సీరమ్ చర్మంపై పొరల్లోకి లోతుగా చొచ్చుకుపోయి అక్కడ నుండి మచ్చలు, మొటిమల్ని తగ్గించి స్కిన్‌ని బ్రైట్‌గా మారుస్తుంది. మొటిమల తాలుకూ మచ్చలు త్వరగా తగ్గి పిగ్మెంటేషన్ కూడా దూరమవుతుంది. పైగా చర్మ రంగు పెరుగుతుంది. విటమిన్ సి సీరమ్ మరింత ఎఫెక్టివ్‌గా వర్క్ చేయాలంటే విటమిన్ ఇ, ఫెరులిక్ యాసిడ్‌తో కలిపి అప్లై చేయొచ్చు. దీని వల్ల మంచి రిజల్ట ఉంటుంది. ఇలా చేస్తే త్వరగా మచ్చలు తగ్గుతాయి. చర్మ కాంతి పెరుగుతుంది. వీటిని వాడే ముందు నేరుగా రాయకుండా ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది. దీని వల్ల ఆ ప్రోడక్ట్ మనకి పడుతుందో లేదో తెలుస్తుంది.

# చంద్రబాబు కీలకంగా ఉన్నా బడ్జెట్‌లో ఏపీకి వచ్చింది గుండు సున్నా: షర్మిల



**అమరావతి, పతాకం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్డీయే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక భాగస్వామిగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో విఫలమయ్యారని, 50 లక్షల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌లో ఏపీకి లభించింది గుండు సున్నా అని ఆమె విమర్శించారు. ఇది ఐదు కోట్ల ఆంధ్రులను దగా చేసిన బడ్జెట్ అని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కేంద్రం అణగదొక్కిందని ఆరోపించారు. ఈ బడ్జెట్‌పై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “విభజన హామీలలో ఒక్కదానికీ దిక్కులేదు. ప్రత్యేక హోదా ఊసే లేదు. వెనకబడిన ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. రాష్ట్ర జీవనాడి పోలవరానికి నిధులు కేటాయించకుండా జీవం తీశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కనికరం చూపలేదు, కడప స్టీల్ ప్లాంట్ వైపు కన్నెత్తి చూడలేదు. మెట్రో రైలు, పారిశ్రామిక కారిడార్ల ప్రస్తావనే లేదు” అని షర్మిల దుయ్యబట్టారు. అమరావతి రాజధాని నిర్మాణంపై కేంద్రం తీరును ఆమె తప్పుబట్టారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించాలనుకున్న రాజధానికి కేవలం రూ.1,500 కోట్ల అప్పు ఇప్పిస్తామనడం దారుణమని అన్నారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత కాదా అని ప్రశ్నించారు. గతేడాది ఇస్తామన్న రూ.15 వేల కోట్ల అప్పు ఏమైందని నిలదీశారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కేవలం రూ.3 వేల కోట్లు కేటాయించడంపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్లుగా ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్లకు పెంచే ప్రతిపాదనను కేంద్రం పట్టించుకోలేదని, కేవలం 41.15 మీటర్లకే పరిమితం చేయాలని చూస్తోందని ఆరోపించారు. రూ.20 వేల కోట్ల పునరావాస ప్యాకేజీ కోసం ప్రాజెక్టును బలిపెడుతున్నారని, ఇంత జరుగుతున్నా కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం ఆయన పాలనా తీరుకు నిదర్శనమని విమర్శించారు.

# జోరుగా బాహుదా నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు

## అక్రమార్కులపై చర్యలు శూన్యం.. వర్షాకాలంలో గ్రామాలకు వరద ముప్పు



**ఇచ్ఛాపురం, పతాకం న్యూస్:** బాహుదా నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా లొద్దపుట్టి, జగన్నాథపురం సమీపంలో ఇసుకను అక్రమార్కులు యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల ఆయా గ్రామాల ప్రజలు ఇసుక రవాణాను అడ్డుకున్నారు. కానీ అధికారులు, ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారు. ఇసుక తవ్వకాల కారణంగా తమకు ముంపు ముప్పు ఎదురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాహుదా నది.. ఒడిశాలో పుట్టి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తోంది. ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో 12వేల ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. ఇచ్ఛాపురం పట్టణంతోపాటు మరో 30 గ్రామాలకు తాగునీటి ప్రధాన ఆధారం కూడా బాహుదే. కానీ నదికి సంబంధించి సరైన నిర్వహణ లేదు. నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు, గత పాలకుల తప్పిదాలు, నీటి ప్రవాహం మార్పులు తదితర కారణాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒడిశా ఎగువ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన ప్రాజెక్టులు కింద ప్రాంతంగా ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలకు శాపంగా మారుతున్నాయి. లెక్కలేనన్ని ఎత్తిపోతల పథకాలు ఒడిశా ప్రాంతాల్లో నిర్మించారు. వాటన్నింటినీ దాటుకొని కింది ప్రాంతాలకు నీరు రావడం గగనమవుతోంది. తాజాగా ఇసుక తవ్వకాలకు అడ్డాగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేపడుతూ.. రోజూ పదుల సంఖ్యల ట్రాక్టర్లలో అక్రమ రవాణా చేస్తున్నారు. రత్తకన్న-మశాఖపురం గ్రామాల మధ్య తోటల్లో ఇసుక నిల్వలు చేసి.. అక్కడి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తూ విక్రయిస్తున్నారు. యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొంథా తుఫాన్ సమయంలో జగన్నాథపురం వద్ద నదిలో ఇసుక తవ్వకాల కారణంగా నీరు గ్రామంలోకి చొచ్చుకొచ్చిందని పేర్కొంటున్నారు. తవ్వకాలను అడ్డుకోకపోతే భవిష్యత్ మరింత ముంపు ముప్పు తప్పదని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# పాక్‌ను మట్టికరిపించి సెమీస్‌కు దూసుకెళ్లిన భారత యువ జట్టు




అండర్-19 ప్రపంచకప్‌లో భారత యువ జట్టు జైత్రయాత్ర కొనసాగిస్తోంది. సూపర్ సిక్స్ దశలో భాగంగా కీలక మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 58 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్ ఈ గెలుపుతో, తమ గ్రూప్‌లో టాపర్‌గా నిలిచి సెమీ ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యంగ్ ఇండియా, పాక్‌ను టోర్నీ నుంచి నిష్క్రమించేలా చేసింది.

క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. కేవలం 47 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో వేదాంత్ త్రివేది (98 బంతుల్లో 68) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. అతనికి తోడుగా లోయర్ ఆర్డర్‌లో ఆర్ఎస్ అంబ్రిష్ (29), కనిష్క్ చౌహాన్ (35), ఖిలాన్ పటేల్ (21) విలువైన పరుగులు చేయడంతో భారత్ కోలుకుంది. పాక్ బౌలర్లు ఆరంభంలో ప్రభావం చూపినా, చివరి 4 ఓవర్లలో భారత బ్యాటర్లు 39 పరుగులు రాబట్టారు. దీంతో 49.5 ఓవర్లలో 252 పరుగులకు భారత్ ఆలౌట్ అయింది.

253 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు గెలుపుతో పాటు నెట్ రన్‌రేట్ మెరుగుపరుచుకోవాలంటే 33.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించాల్సిన పరిస్థితి. ఉస్మాన్ ఖాన్ (66), హమ్జా జహూర్ (42) రాణించడంతో ఒక దశలో పాక్ విజయం దిశగా సాగింది. 30వ ఓవర్ ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 151 పరుగులతో పటిష్ట స్థితిలో నిలిచింది. అయితే, అక్కడి నుంచి భారత బౌలర్లు చెలరేగడంతో మ్యాచ్ ఒక్కసారిగా మలుపు తిరిగింది. పాక్ బ్యాటింగ్ ఆర్డర్ పేకమేడలా కూలిపోయింది. కేవలం 43 పరుగుల వ్యవధిలో చివరి 8 వికెట్లను కోల్పోయింది.

క్రమంగా నెమ్మదించిన పిచ్‌పై భారత స్పిన్నర్లు పట్టు బిగించారు. కెప్టెన్ ఆయుష్ మాత్రే 21 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా, ఖిలాన్ పటేల్ కూడా 3 వికెట్లతో రాణించాడు. వీరి ధాటికి పాకిస్థాన్ 46.2 ఓవర్లలో 194 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో భారత్ గ్రూప్ టాపర్‌గా నిలిచి, బలమైన ఆస్ట్రేలియాతో సెమీస్ పోరును తప్పించుకుంది. ఫిబ్రవరి 4న హరారే వేదికగా జరగనున్న సెమీ ఫైనల్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడనుంది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకున్న ‘ అల్కరాజ్’



ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను స్పెయిన్ యువ సంచలనం, టాప్‌సీడ్ కార్లోస్ అల్కరాజ్ చేజిక్కించుకున్నాడు. ఫైనల్లో 22ఏళ్ల అల్కరాజ్.. సెర్బియాకు చెందిన 3వ సీడ్, నొవాక్ జకోవిచ్‌ను చిత్తు చేసి కెరీర్ గ్రాండ్‌స్లామ్‌తో చరిత్ర సృష్టించాడు. 22ఏళ్లకే ఈ మైలురాయికి అందుకొని కొత్త చరిత్ర లిఖించాడు. దీంతో 88 ఏళ్లుగా చెక్కు చెదరకుండా ఉన్న రికార్డు బ్రద్దలైంది. టెన్నిస్‌లో కొత్త వారసుడిగా అవతరించిన కార్లోస్ అల్కారాస్ ఫైనల్లో.. కఠినమైన ప్రత్యర్థి నొవాక్ జకోవిచ్‌కు 25వ గ్రాండ్‌స్లామ్ కలను భగం చేస్తూ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్లో జయకేతనం ఎగురవేశాడు. ఉత్కంఠ పోరులో తొలి సెట్ కోల్పోయినా పట్టువదలని అల్కరాజ్ నాలుగు సెట్ల పోరులో జకోకు షాకిచ్చాడు. అనుభవజ్ఞుడైన జకోవిచ్‌పై పైచేయి సాధించిన అల్కరాజ్.. 2-6 6-2 6-3 7-5తో గెలుపొంది కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసుకున్నాడు. దాంతో.. ఓపెన్ ఎరాలో ఈ ఘనత సాధించిన ఆరో ఆటగాడిగా రికార్డు పుటల్లోకెక్కాడు. నంబర్ 1 ర్యాంకరైన అతడు 22ఏళ్ల 277 రోజుల్లో కెరీర్ గ్రాండ్‌స్లామ్ కలను నిజం చేసుకున్నాడు. దీంతో 1962లో రాడ్ లావెర్ 24ఏళ్ల 32 రోజులతో నెలకొల్పిన రికార్డు కనుమరుగైంది. పురుషుల టెన్నిస్ ఓపెన్ ఎరాలో అల్కరాస్ కంటే ముందు ఆరుగురు కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసుకున్నారు. రాడ్ లావెర్, ఆండ్రూ అగస్సీ, నొవాక్ జకోవిచ్ చెరొకసారి, రఫెల్ నాదల్ రెండుసార్లు ఈ ఘనత సాధించారు.




## లవ్ బ్రేకప్‌పై స్పందించిన నటి

# మృణాల్ ఠాకూర్

తెలుగులోనూ, పలు ఇతర భాషల్లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి మృణాల్ ఠాకూర్. ఇటీవల తనపై వస్తున్న డేటింగ్ రూమర్స్‌పైనా, గతంలో ఓ వ్యక్తితో ప్రేమలో పడడంపైనా ఆమె స్పందించారు. నటుడు ధనుష్, క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌తో డేటింగ్‌లో ఉన్నానంటూ వచ్చిన వార్తలను ఆమె కొట్టిపారేశారు. "ఇలాంటి రూమర్స్ వింటే నవ్వొస్తుంది. వాటిని ఉచిత పబ్లిసిటీ స్టంట్స్‌గా చూస్తాను" అని పేర్కొన్నారు.
అంతేకాదు, తన పాత లవ్ స్టోరీని కూడా గుర్తుచేసుకున్నారు. "నాకు దూకుడు ఎక్కువని, నాతో ఉండలేనని అతడు బ్రేకప్ చెప్పాడు. నేను యాక్టింగ్ చేయడం కూడా అతనికి ఇష్టం లేదు. అందుకే విడిపోయాం" అని తెలిపారు. అయితే, ఈ బ్రేకప్ పట్ల తాను ఏమాత్రం బాధపడలేదని, పైగా అతని ఆలోచనా విధానం పట్ల జాలి పడ్డానని అన్నారు. "అలాంటి ఆలోచనలు ఉన్న వ్యక్తితో కొన సాగితే, భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదు" అని ఆమె స్పష్టం చేశారు.

ప్రస్తుతం తన కొత్త చిత్రం 'దో దీవానే శహర్ మే' ప్రమోషన్లలో బిజీగా ఉన్న మృణాల్, ఈ సందర్భంగా తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడారు.



# ఓటీటీలోకి వస్తున్న శ్రీలీల తమిళ సినిమా



నటుడు శివకార్తికేయన్, శ్రీలీల జంటగా నటించిన తమిళ చిత్రం 'పరాశక్తి' ఓటీటీలోకి వచ్చేస్తోంది. ఇటీవలే థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందన అందుకున్న ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ తేదీ ఖరారైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం జీ5లో ఫిబ్రవరి 7 నుంచి ఈ చిత్రం అందుబాటులోకి రానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది.

సుధా కొంగర దర్శకత్వం వహించిన 'పరాశక్తి' ఒక పీరియాడికల్ పొలిటికల్ యాక్షన్ డ్రామా. 1964లో తమిళనాడులో హిందీని జాతీయ భాషగా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన ఉద్యమం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. విద్యార్థులు, గ్రామస్తులు పోలీసులతో ఘర్షణపడిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమా సాగుతుంది. ఇందులో పలు వివాదాస్పద సంభాషణలు ఉండటంతో సెన్సార్ బోర్డు 20కి పైగా కట్స్ సూచించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.

అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 10న థియేటర్లలో విడుదలైంది. అయితే, బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేక పోయింది.

ఈ సినిమాలో శివకార్తికేయన్, శ్రీలీలతో పాటు జయం రవి, అధర్వ మురళి కీలక పాత్రలు పోషించారు. థియేటర్లలో ఆశించిన విజయం సాధించలేకపోయిన ఈ సినిమా డిజిటల్ హక్కులను జీ5 సంస్థ దక్కించుకుంది. థియేటర్లలో మిశ్రమ స్పందన పొందిన 'పరాశక్తి' ఇప్పుడు డిజిటల్ వేదికపై ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి.




# 'బైకర్' సినిమా కోసం 22 కిలోల బరువు తగ్గాను: శర్వానంద్



'ఫ్యామిలీ హీరో'గా గుర్తింపు తెచ్చుకున్న శర్వానంద్ ఈ ఏడాది సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి'తో ప్రేక్షకులను అలరించి హిట్ ఖాతాలో వేసుకున్నారు. ఈ విజయంతో ఉత్సాహంగా ఉన్న ఆయన, పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రాబోయే 'బైకర్' సినిమా కోసం 18 ఏళ్ల యువకుడిగా కనిపించాల్సి రావడంతో రెండేళ్లలో 22 కిలోల బరువు తగ్గానని తెలిపారు. కేబీఆర్ పార్క్‌లో రన్నింగ్, జిమ్, కఠిన ఆహార నియమాలతో ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. సంక్రాంతి తనకు బాగా కలిసి వస్తోందని, 'ఎక్స్‌ప్రెస్ రాజా', 'శతమానం భవతి', 'నారీ నారీ నడుమ మురారి'తో పొంగల్ హ్యాట్రిక్ సాధించిన ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే సంక్రాంతికి శ్రీనువైట్ల దర్శకత్వంలో మరో సినిమాతో రానున్నట్లు వెల్లడించారు. 'నారీ నారీ నడుమ మురారి' టైటిల్‌ను బాలకృష్ణ అనుమతితోనే వాడుకున్నామని, ఆయన ఆశీర్వాదం తనకు ఎంతో ప్రత్యేకమని అన్నారు. చిరంజీవే తనకు ప్రేరణ అని, 'స్వయంకృషి' సినిమా తనను నటన వైపు నడిపించిందని గుర్తు చేసుకున్నారు. 'పడిపడి లేచె మనసు' ఫలితం తనను లోతుగా ఆలోచింపజేసిందని, ఆ క్రమంలోనే తొందరపడి సినిమాలకు ఒప్పుకోకూడదని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఇప్పుడు ఏ ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలన్నా జాగ్రత్తగా ఆలోచిస్తున్నానన్నారు. టైమ్ ట్రావెల్ చేసే అవకాశం వస్తే నేరుగా ఇంటర్ కాలేజీ రోజుల్లోకే వెళ్లిపోతానని, అవే నిజమైన హ్యాపీ డేస్ అని వ్యాఖ్యానించారు.

Edited, Printed, Published & Owned by LEKKALA SREENU and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at Guddapuvalasa Ramani, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082